## క్లుప్తంగా

### 25న విద్యాసంస్థల బంద్

**రాయచోటి అర్బన్ :** విద్యారంగ సమస్యల పరిష్కార డిమాండ్‌తో కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌ను చేపడుతున్నట్లు విద్యార్థి సంఘాల నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, టీఎన్‌ఎస్‌ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు దేవేంద్ర, పీడీఎస్‌యూ నేత వంశీ, ఏపీఎస్‌ఎఫ్ నేత రామాంజులు మాట్లాడుతూ విద్యారంగంలో పరిష్కారం కాని సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న విద్యాసంస్థల బంద్ విజయవంతానికి విద్యార్థులంతా కృషి చేయాలన్నారు.

### రేపు ఉచిత వైద్య శిబిరం

**రాజంపేట టౌన్ :** పట్టణంలోని నూనెవారిపల్లెలోని నలంద స్కూల్ రోడ్డులో ఉన్న తోటరామయ్య క్లినిక్‌లో ఆదివారం ఉదయం 9:30 గంటల నుంచి 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తిరుపతికి రేడియంట్ హాస్పిటల్‌కు చెందిన షుగర్, ఊపిరితుత్తుల వైద్య నిపుణులు రెడ్డివరప్రసాద్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోగులు 9515170323 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

### ఉపాధ్యాయుడికి సన్మానం



పురుషోత్తం రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**లక్కిరెడ్డిపల్లె :** లక్కిరెడ్డిపల్లెలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పురుషోత్తం రెడ్డికి ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి రావడంతో చిట్వేలి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్లిన పురుషోత్తం రెడ్డికి శుక్రవారం ఉపాధ్యాయ సంఘాలు, ఎంఈఓ చక్రేనాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అస్మత్ ఖాన్, రామకృష్ణ, వేణులు ఘనంగా సన్మానించారు.

### మల్బరీ సాగుపై అవగాహన

**సంబేపల్లె :** మండల కేంద్రంలోని ఆర్బీకేలో మల్బరీ సాగుపై 'పట్టు'బడి కార్యక్రమం ద్వారా శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. సిరికల్చర్ ఏడీ రవీంద్రనాథ్ మాట్లాడుతూ మల్బరీ సాగుతో రైతులకు అధిక ఆదాయం వస్తుందన్నారు. మల్బరీ సాగుకు సంబంధించి రైతులకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తోందన్నారు. సాగులో వచ్చే సీజనల్ రోగాల పట్ల రైతులకు జాగ్రత్తలు తెలియజేశారు. సర్పంచ్ రామచంద్ర, సిరికల్చర్ టీఏ సావిత్రమ్మ, వీఎస్‌ఏ శశికళ, రైతులు పాల్గొన్నారు.

### కరపత్రాల ఆవిష్కరణ

**రాజంపేట రూరల్ :** విజయవాడలో జూలై 26వ తేదీ యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యుత్ సదస్సుకు సంబంధించిన గోడ, కరపత్రాలను శుక్రవారం స్థానిక డివిజన్ కార్యాలయ పరిధిలోని 33/11 కేవీ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. శ్రీహరి, నారాయణ స్వామి, శ్రీనివాసులు, డి.సుధాకర్, పి.బాలకృష్ణ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### భద్రకాళికి రాహుకాల పూజలు



**రాయచోటి టౌన్ :** పట్టణంలోని భద్రకాళి అమ్మవారికి రాహుకాల పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు, పూజలు జరిపారు. అనంతరం అమ్మవారిని రంగురంగుల పూలు, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, నిమ్మకాయల హారాలతో అలంకరించారు. మహిళలు నిమ్మకాయలపై వత్తులు వెలిగించి హారతులు పట్టారు.

### రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**చిన్నమండెం :** గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం చిన్నమండెం తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధీర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి 30 వరకు రాయచోటిలో గిరిజన సంఘం మూడవ రాష్ట్ర మహాసభలలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులతోపాటు ప్రజాప్రతినిధులు, మేధావులు, అభ్యుదయవాదులు, ఉద్యోగులు, కళాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

### విశ్వరూప సభను విజయవంతం చేయండి

**సంబేపల్లె :** ఆగస్టు మొదటి వారంలో హైదరాబాదులో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సి.వి రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందక్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహసభకు మాదిగలు పెద్దఎత్తున హాజరై ఐఖ్యతను చాటాలని పిలుపునిచ్చారు.

# సచివాలయాల వ్యవస్థ దేశానికే మార్గదర్శకం

● ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి



నాగిరెడ్డిపల్లె సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు



ఒంటిమిట్ట: వైఎస్‌ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**నందలూరు(రాజంపేట) :** సచివాలయ వ్యవస్థ దేశానికే మార్గదర్శకమని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం నందలూరు ప్రభుత్వ కార్యాలయాల అవరణలో ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్మితమైన నాగిరెడ్డిపల్లె నూతన సచివాలయం భవనాలను ప్రారంభించి, అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు నెరవేర్చే విధంగా ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారన్నారు. గ్రామాల్లో సచివాలయం ఉండటం వల్ల ప్రజలకు అందుబాటులో అన్ని సేవలను అందించే కేంద్రమవుతోందన్నారు. సచివాలయ వ్యవస్థను పలు రాష్ట్రాలలో తీసుకొచ్చేందుకు అక్కడి ప్రభుత్వాలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలతోపాటు సేవలను ప్రజల వద్దకే తీసుకెళ్లే విధంగా వలంటీర్లను తీసుకొచ్చారన్నారు. దేశ వ్యాప్తంగా వలంటీర్ల వ్యవస్థను కొనియాడుతున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గడికోట ఉషాసుబ్బారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ స్టేట్ డైరక్టరు లక్ష్మినరసయ్య, జిల్లా వక్ఫ్‌బోర్డు సెక్రటరీ సయ్యద్‌అమీర్, మండల కో–ఆప్షన్ సభ్యుడు కలీం, వైఎస్సార్‌సీపీ నాయకులు నడివీధి సుధాకర్, ఆకేపాటి రమేష్‌రెడ్డి, ఆర్మీగం విశ్వనాథ్, నవాబ్, అరిగెల సౌమిత్రి, అరిగెల నాని, సోమిశెట్టి ప్రభాకర్, కాకి చంద్ర, ఎంపీడీఓ సౌభాగ్యమ్మ, మాజీ ఎంపీటీసీ పసుపులేటి సుబ్రమణ్యం, పాటూరు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మేడా, జెడ్పీచైర్మన్, ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లను శాలువ కప్పి సన్మానించారు.

**యూసీసీ బిల్లుపై సీఎం వ్యతిరేకించడంతో ముస్లింల హర్షం**

యూసీసీ బిల్లుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన వ్యతిరేకతను వెల్లడించడంపై ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం నందలూరుకు విచ్చేసిన ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటిలను కృతజ్ఞతగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వక్ఫ్‌బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ముస్లింలు వెన్నుదన్నుగా నిలుస్తారన్నారు. ముస్లింలకు వైఎస్సార్‌సీపీ అండగా నిలుస్తుందనడానికి యూసీసీ బిల్లును వ్యతిరేకించడమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ మున్వర్‌బాషా, మండల కో–ఆప్షన్ సభ్యుడు కలీం, మైనార్టీ నాయకులు నవాబ్‌తో పాటు పలువురు ముస్లిం మతపెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

**సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ప్రారంభం**

**ఒంటిమిట్ట (సిద్దవటం) :** మండలంలోని గంగపేరూరు గ్రామంలోని గ్రామ సచివాలయ భవనాన్ని, వైఎస్‌ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల నూతన భవనాలను శుక్రవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే మేడా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా, వైఎస్‌ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి ప్రారంభించారు. శిలాఫలకాన్ని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడాలు ఆవిష్కరించారు. ఒంటిమిట్ట మండలం వైఎస్‌ఆర్‌సీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ఎంపీడీఓ, తహసీల్దారు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత అత్యవసరం



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

**రాయచోటి అర్బన్ :** ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్ బాషా అన్నారు. శుక్రవారం పట్టణంతోపాటు మాండవ్యనదిలో పేరుకుపోయిన కంపచెట్లు, చెత్తాచెదారాలను జేసీబీతో తొలగించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మాండవ్యనదిలో కంపచెట్లు, చెత్తాచెదారం తొలగింపుతో పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు.

### సేవలు అభినందనీయం

**రాజంపేట రూరల్ :** ఉత్తమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా మానవత అందించే సేవలు అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల పార్లమెంట్ జిల్లా ఇన్‌చార్జ్ పోతుగుంట రమేష్‌నాయుడు కొనియాడారు. స్థానిక సరస్వతీ విద్యా మందిరంలో శుక్రవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లాకు రూ.10 వేలు చెక్‌ను రమేష్‌నాయుడు విరాళంగా ఇచ్చారు. తంగా రమణారెడ్డి, కలికిరి సురేష్‌కుమార్, కోడూరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో సంతృప్తి

● ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు
● గడప గడపనా కార్యక్రమానికి గ్రామాల్లో విశేష ప్రజాదరణ
● గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**గాలివీడు :** ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వస్తున్న ఆదరణే ఇందుకు నిదర్శనమని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎగువగొట్టివీడు గ్రామం గొల్లపల్లె, దళితవాడ, నగిరి, కుమ్మరపల్లె, యర్రయ్యగారిపల్లె, ఆంజనేయపురం, తమటంవారిపల్లె, గొట్టివీడు కస్బా, రెడ్డివారిపల్లె, దళితవాడ, మామిళ్లవాండ్లపల్లెలో ప్రతి గడపకూ వెళ్లి ప్రజా సమస్యలు ఆరా తీయడంతోపాటు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులు, మండల నాయకులకు తెలియజేశారు. జగన్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మరింత మెరుగైన పాలన సాగించేందుకు, ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి సత్వర పరిష్కారానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.

**అర్హతే ప్రమాణికం**

అర్హతే ప్రమాణికంగా ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. ప్రజలకు అనేక మంచి కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మవద్దని, పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలే ప్రతిపక్షాలకు బుద్ధిచెబుతారని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల ఆదరణతో అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు.

**అన్ని వసతులతో జగనన్న కాలనీలు**

అరవీడు జగనన్న కాలనీలో లబ్ధిదారులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని గృహ లబ్ధిదారులకు తెలియజేశారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జగనన్న కాలనీలలో చేపట్టాల్సిన మౌలికవసతులపై చర్చించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆవుల నాగభూషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్‌లు ఖాదర్‌మోద్దీన్, వెంకటరెడ్డి, సర్పంచ్‌లు మల్లికార్జుననాయుడు, ఎంపీటీసీ చిన్నరెడ్డి, చంద్రప్రకాష్‌రెడ్డి, ఉమాపతిరెడ్డి, చెన్నకేశవరెడ్డి రామాంజులురెడ్డి, హనుమాన్‌నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకుడు భానుమూర్తిరెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ రమణారెడ్డి, బీసీ నాయకులు శ్రీరాములు, బాషా, వల్లపు నాగేష్, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

**గాలివీడులో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు**

మండల కేంద్రమైన గాలివీడులో లోఓల్టేజీ లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కృషితో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం 160 కె వి ఏ ట్రాన్సఫార్మర్లను ఏర్పాటు చేశారు. త్వరలోనే మరో రెండు 160 కె వి ఏ ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేయనున్నారు. దీంతో గాలివీడు పట్టణంలో శాశ్వతంగా లో ఓల్టేజీ సమస్యలు తీరనున్నాయి. దీంతో ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సేవకు సలాం



**ఆపద సమయంలో కుటుంబ వ్యక్తిగా..**

ఇతనిపేరు కార్తీక్ లక్కిరెడ్డిపల్లె మండలంలోని కోనంపేటలో వలంటీర్‌గా సేవలందిస్తున్నాడు. గ్రామంలో తనకు కేటాయించిన కుటుంబాలకు కార్తీక్ కరోనా సమయంలో వృద్ధులకు పింఛన్ అందించడంతోపాటు వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, కూరగాయలు వంటి వాటిని స్వయంగా తీసుకెళ్లి ఇంటింటికి చేర్చాడు. కరోనా కష్టకాలంలో ఆపద సమయంలో ఆదుకునేందుకు బంధువులు ఎవరూ ముందుకురానీ సమయంలో వలంటీర్ కార్తీక్ దగ్గర ఉండి రేషన్ షాప్‌కు తీసుకెళ్లి బియ్యం, చక్కరను తన కుటుంబ వ్యక్తిగా ఇంటికి తీసుకొచ్చి ఇచ్చేవారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవవస్థలో భాగంగా ఏర్పాటైన వలంటీర్ వ్యవస్థ ఆయా కుటుంబాలకు చేదోడుగా నిలుస్తున్నాయి.

– లక్కిరెడ్డిపల్లె



కరోనా సమయంలో వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న కోనంపేట వాలంటీర్ కార్తీక్

**కుటుంబ సభ్యుడిలా ఆదుకున్నాడు**



కరోనా మహమ్మారి చుట్టుముట్టిన వేళ వలంటీర్‌గా పనిచేస్తున్న కార్తీక్ రేషన్ షాప్‌కు తీసుకువెళ్లి వేలిముద్ర వేయించి నిత్యావసర సరుకులు ఇప్పించి తిరిగి ఇంటికి తీసుకువచ్చేవాడు. చిన్నపాటి దగ్గు, జ్వరం, జలుబు ఉన్న సమయంలో తాను భయపడకుండా సమీపంలోని ఆసుపత్రిల్లో వైద్యం చేయించేవాడు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న పరిస్థితుల్లో ఉచితంగా సరుకులు, కూరగాయలను మనుమడిలా దరిచేరాడు. రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థ ప్రవేశపెట్టిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు.

– రాములమ్మ, కోనంపేట, లక్కిరెడ్డిపల్లె

# లింగ నిర్ధారణ పరీక్షలు నేరం



వైద్యులతో సమీక్షిస్తున్న ఆర్‌డీఓ రంగస్వామి

**రాయచోటి అర్బన్ :** గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని ఆర్‌డీఓ రంగస్వామి అన్నారు. శుక్రవారం ఆర్‌డీఓ అధ్యక్షతన లింగ నిర్ధారణ పరీక్షలపై డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు, క్లినిక్‌లు, వైద్యులతో మాట్లాడుతూ లింగనిర్ధారణ చేసే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. అలాంటి స్కానింగ్ సెంటర్లు, క్లినిక్‌ల రిజిస్ట్రేషన్ రద్దుచేయడం, జరిమానాలు విధించడం, అవసరమైతే జైలుశిక్ష వేయడం లాంటి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అధికారులు మిచ్చే నివేదికలను బట్టి లింగ నిర్ధారణ చేసే క్లినిక్‌లపై నిఘా ఉంచి చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ ఎం.మధుసూదన్‌రెడ్డి, డీఐఓ ఉషశ్రీ, డిప్యూటీ డెమో దేవశిరోమణి, డీసీహెచ్‌ఎస్ చంద్రశేఖర్, వైద్యులు కోటేశ్వరమ్మ, రామచంద్రుడు, నిస్సార్, ఉష, సుగుణ, రాజగోపాల్, హెచ్‌ఎస్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శివకుమార్ కుటుంబానికి బ్యాచ్‌మేట్స్ ఔదార్యం

**రాజంపేట రూరల్ :** స్నేహానికి కులం, మతం అడ్డు రావు. కలిసి కొన్ని రోజులు స్నేహం చేసినా వారిని మరవటం కష్టతరం. అటువంటింది కొన్ని నెలలపాటు కలిసిమెలసి పోలీస్ ట్రైనింగ్‌లో శిక్షణ పొందిన వారిలో ఒకరు ఆకస్మికంగా మృతి చెందడం మిగిలిన వారిని కలిచి వేసింది. కడప పట్టణానికి చెందిన కంట శివకుమార్ 2003 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికై విజయనగరం పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో ట్రైనింగ్ తీసుకున్నాడు. ఉమ్మడి కడప జిల్లాలో వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తూ, మేనెలలో రాజంపేట రూరల్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా ప్రయోషన్ పొందాడు. జూలై 7న గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2003 ట్రైనింగ్ బ్యాచ్ మిత్ర బృందం తమవంతు సహాయంగా రూ.లక్షా 90 వేలను పోగు చేసి శుక్రవారం శివకుమార్ కుటుంబానికి చెక్కు రూపంలో అందజేశారు.

చెక్ అందజేసిన వారిలో మన్నూరు హెడ్ కానిస్టేబుల్ పి.నందకుమార్‌రెడ్డి, ఎం.మహబూబ్‌బాషా, ఎం.విజయ్‌కుమార్, పి.సుబ్రమణ్యం, జి.సునీల్‌వర్మలు ఉన్నారు.

# మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న మహిళా సంఘం నాయకురాళ్లు

**ఓబులవారిపల్లె :** మణిపూర్‌లో గిరిజన మహిళలను అత్యాచారం, హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం నాయకురాలు ఎస్.శ్రీలక్ష్మీ డిమాండ్ చేశారు. రైల్వేకోడూరులో సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మతోన్మాదం తలకెక్కిన కొందరు అగ్రవర్ణాలు, దేశం తలదించుకునే విధంగా మహిళలపై పైశాచికంగా చేసిన దుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించేదాక ప్రధాని స్పందించకపోవడాన్ని తప్పుబట్టారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎస్.రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకుమారి, పద్మ, సుధామణి, దుర్గ, వెన్నెల పాల్గొన్నారు.

# డిజిటల్ తరగతులతో పరిజ్ఞానం



డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

**లక్కిరెడ్డిపల్లె :** డిజిటల్ తరగతులు ద్వారా విద్యార్థులు మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో 6,7,8,9,10వ తరగతుల డిజిటల్ తరగతులను ప్రారంభించారు. తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రంలలో పాఠాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ తరగతులు పేద విద్యార్థులకు వరంలాంటిందన్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠాలను నేర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు జమ్రుద్‌బేగం, శ్రీకళ, విజయకుమారి, విజయ, నాగయ్య, సుధాకర్, నిత్య పూజయ్య, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సుమియా, అసీఫాబాను, అరుణకుమారి, భారతి, ప్రసాద్, మురళీ నాయక్, సోమశేఖర్ నాయక్, రసూల్, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం



పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న కొరముట్ల

● గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

**చిట్వేలి :** ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న లక్ష్యమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం చిట్వేలి సచివాలయం–1 పరిధిలోని మేదరవిధి, కుమ్మరవీధి, తోపులో వీధిలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గడప గడపకు వెళ్తూ అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ, సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరాజు, ఎల్‌వీ మోహన్ రెడ్డి, ఎంపీపీ చంద్ర, మలిశెట్టి, వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, నవీన్, నాగేశ్వర్, పెంచలయ్య, పద్దు, సర్పంచ్‌లు బాలనరసింహులు, ఈశ్వరయ్య, తహసీల్దార్ శిరీషా, ఎంపీడీఓ శివరామిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పేదలకు వరంలాంటిది

– అర్హులకు ధృవీకరణ పత్రాలు అందజేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు



రాజంపేట టౌన్: సర్టిఫికెట్ అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ పోలా

**ఒంటిమిట్ట (సిద్దవటం) :** జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరంలాంటిదని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు అన్నారు. ఒంటిమిట్ట మండలంలోని గంగపేరూరు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ఒక మహోత్తర కార్యక్రమం అన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కళ్ల ముందు ఆవిష్కృతమైందన్నారు. సచివాలయం ద్వారా ఆచరణలోకి తెచ్చిన గ్రామ స్వరాజ్యం సత్ఫలితాలను ఇస్తోందన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి ఓబుల్‌రెడ్డి, ఎంపీటీసీ సుబ్బారెడ్డి, వైఎస్‌ఆర్ సీపీ మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రఘురాంరెడ్డి, మాజీ సర్పంచ్ కట్టా నారాయణ, అబ్బిరెడ్డి, సర్పంచ్ శివనారాయణ, భాస్కర్, కె. వెంకటసుబ్బయ్య, ఎరుకల్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి, రోశయ్య, సుధాకర్ రెడ్డి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

**గాలివీడు :** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని నూలివీడు సర్పంచ్ పెద్దు ఉమాపతిరెడ్డి అన్నారు. శుక్రవారం నూలివీడు సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యల ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ జగనన్న కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించుకొని సంక్షేమ పథకాల లబ్ధి పొందాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

**రాజంపేట టౌన్ :** ప్రజలకు మంచిచేసే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలబడదామని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం 12వ సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు చైర్మన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలా మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలకు ఎనలేని మేలు చేసిన జగన్‌కు అండగా నిలవాలని కోరారు. జగన్ వల్లే పేదరికం లేని సమాజం సాధ్యం కాగలదని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, మున్సిపల్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, జగనన్న సురక్ష మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ ముని శంకరయ్య, జేసీఎస్ మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ వడ్డే రమణ, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జెనుగు కృష్ణారావుయాదవ్, కౌన్సిలర్‌లు పసుపులేటి సుధాకర్, సనిశెట్టి నవీన్‌కుమార్, న్యామతుల్లా తదితరులు పాల్గొన్నారు.

**రైల్వేకోడూరు :** ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటరెడ్డిపల్లె గ్రామ సచివాలయ పరిదిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. సర్పంచ్ హరిక్రిష్ణారెడ్డి, వైస్ సర్పంచ్ లక్ష్మమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, జెడ్పీటీసీ రత్నమ్మ, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులు, యానాదిరెడ్డి, చింతల రవి, మహేశ్వర్‌రెడ్డి, చైతన్యరాజు, ఎంపీడీఓ జాషువా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**రాయచోటి టౌన్ :** జగనన్న సురక్ష అర్హులకు వరంలాంటిదని ఏపీఐఐసీ డైరెక్టర్ రాయవరం శ్రీనివాసులరెడ్డి అన్నారు. శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని భాగంగా రాయచోటి రూరల్ పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామ సచివాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రతి అర్హత కలిగిన వారికి 11 రకాల సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సర్టిఫికెట్లు అందజేశారు. స్పెషల్‌ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి ఎంపీడీఓ మల్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రామాంజనేయులు, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు రెడ్డి, సర్పంచ్ మమత తదితరులు పాల్గొన్నారు.